# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 56 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | సోమవారం | 26-5-2025 | వెల : .రూ. 5.00




## త్రివేణి సంగమంలో గవర్నర్ దంపతుల పుష్కర స్నానం

**ముక్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**

**స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్‌బాబు**

**భూపాలపల్లి** మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్): కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు పుష్కరస్నానం ఆచరించి ముక్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం హైదరాబాద్ నుంచి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం సరస్వతి ఘాట్

-మిగతా 2 లో

## 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన?

**ఎన్నికల నిర్వహణపై సమాలోచన**

- ఉన్నతాధికారులతో సీఎం భేటీ
- సన్నబియ్యం, రేషన్‌కార్డులు, రాజీవ్ యువవికాసంపైనే ఆశలు
- ఆలస్యమైతే ఇంకా నష్టమనే భయం

**హైదరాబాద్,** మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ పెద్దలు కీలక ప్రకటన చేయనున్నట్టు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

-మిగతా 2 లో









## ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానం

- ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ దళాలను కొనియాడుతూ తీర్మానం
- ఎన్డీఏ సమావేశంలో ఆమోదం

**న్యూఢిల్లీ** ఆపరేషన్ సిందూర్‌పై ఎన్డీఏ సమావేశంలో తీర్మానం చేశారు. ప్రధాని మోడీ అధ్యక్షతన ఆదివారం అశోకా హౌటల్‌లో భాగస్వామ్య పక్షాల సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో ఎన్డీఏ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరిగింది. మోడీ 3.0లో ఏడాది పాలన, ఆపరేషన్ సిందూర్, దేశ భద్రత సహా పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా,

-మిగతా 2 లో


## రాష్ట్రంలో మూడ్రోజులు భారీ వర్షాలు

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక
- చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- కేరళ, గోవా మొత్తం విస్తరణ
- కర్నాటక, మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల్లో కొంత మేర వ్యాప్తి

**-హైదరాబాద్** రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. అదే సమయంలో

-మిగతా 2 లో





## ఢిల్లీలో భారీ వర్షాలు

- ఈదురుగాలులు, ఉరుములతో దంచికొట్టిన వాన
- జలమయమైన నగరం..రోడ్లపై విరిగిపడిన చెట్లు
- ట్రాఫిక్‌కు అంతరాయం..రెడ్ అలర్ట్ జారీ
- నిలిచిన 100కి పైగా విమానాలు.. మరో 25 దారి మళ్లింపు

**ఢిల్లీ** మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్): దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఆదివారం తెల్లవారుజామున ఢిల్లీతోపాటు రాజధాని ప్రాంతంలో ఈదురుగా లులు, ఉరుములు, మెరుపులతో వాన దంచికొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులకు పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. రహదారులన్నీ

-మిగతా 2 లో



## కేసిఆర్ తో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్** ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు.

-మిగతా 2 లో

## ఈసెట్‌లో 17,768 మంది ఉత్తీర్ణత

- అర్హత పొందిన వారిలో అమ్మాయిలే అధికం
- ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్** రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈసెట్ రాతపరీక్ష ఫలితాలను ఆదివారం హైదరాబాద్ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి

-మిగతా 2 లో

## ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల

- గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్‌లోని ఐదు నియోజకవర్గాలకు
- జూన్ 19న పోలింగ్, జూన్ 23న ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ: మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్): నాలుగు రాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీ స్థానాలకు భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) ఆదివారం ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. గుజరాత్, కేరళ,

-మిగతా 2 లో

## పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూడండి

- ప్రతీ శనివారం ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సమావేశం ఏర్పాటు
- ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్‌మెంట్ సబ్‌కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి
- హ్యుందాయ్ ఆర్‌అండ్‌డీ సెంటర్‌కు ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం



**హైదరాబాద్** ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంతోపాటు యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను కల్పించే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార అధికారులకు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన అధ్యక్షతన ప్రజాభవన్‌లో ఇండస్ట్రియల్ ప్రమోషన్

-మిగతా 2 లో

## గాజాపై ఇజ్రాయెల్ దాడి..

**38 మంది మృతి**



**గాజా స్ట్రిప్,మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తూనే ఉంది. 24 గంటల వ్యవధిలో ఆ దేశం జరిపిన వైమానిక దాడుల్లో 38 మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ ఆదివారం తెలిపింది. ఒక టెంట్‌లో ఆశ్రయం పొందుతున్న తల్లి, ఆమె ఇద్దరు పిల్లలు కూడా మృతుల్లో ఉన్నారని

-మిగతా 2 లో

# రాష్ట్రంలో మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజి తరువాయి)

గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీల మేర తగ్గే సూచనలున్నట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 200 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. సోమవారం నాడు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో, మంగళవారం నాడు భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో, 28న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు



కురిసే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులు వీచే అవకాశముంది. హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయి. నైరుతి రుతుపవనాలు చురుగ్గా ముందుకు సాగుతూ విస్తరిస్తున్నాయి. కర్నాటకలోని మరికొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా, మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్, మిజోరంలోని కొన్ని ప్రాంతాలకు, బంగాళాఖాతంలోని పలు ప్రాంతాలకు వ్యాప్తిచెందాయి.

అత్యధిక వర్షం కురిసిన ప్రాంతాలు
మాటూరు (నల్లగొండ) 4.5 సెంటీమీటర్లు
రాజంపేట(యాదాద్రి భువనగిరి) 4.2 సెంటీమీటర్లు
ముల్కచర్ల(నల్లగొండ) 3.3 సెంటీమీటర్లు
పాముకుంట(యాద్రాద్రి భువనగిరి) 3.1 సెంటీమీటర్లు

# ఢిల్లీలో భారీ వర్షాలు

(మొదటి పేజి తరువాయి)

వరద నీటితో నిండిపోయాయి. దీంతో ప్రధాన జంక్షన్లలో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వందకు పైగా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. మరో 25కి పైగా విమానాలను దారి మళ్లించారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీచేసింది. ప్రతికూల వాతారణంతో విమానాల రాకపోకలపై ప్రభావం పడిందనీ, ఇంకా సర్వీసులను పునరుద్ధరించలేదని వివరించింది. ప్రయాణికులు తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని కోరింది. శనివారం రాత్రి 11:30 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల మధ్య సుమారు 49 విమానాలను దారి మళ్లించినట్టు విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో 5 నుంచి 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. సఫ్దర్‌జంగ్ ప్రాంతంలో 81 మిల్లీ మీటర్లు, పాలంలో 68 మిల్లి మీటర్లు, పూసా 71 మిల్లి మీటర్లు, మయూర్ విహార్‌లో 48 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వెల్లడించింది. భారీ వర్షంతో మింటో రోడ్డు వద్ద ప్రాంతం పూర్తిగా నీటితో నిండిపోవడంతో ఒక కారు మునిగిపోయింది.

**ఢిల్లీకి రెడ్ అలెర్ట్**

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి రెడ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఢిల్లీ, దాని పరిసర రాష్ట్రాల్లో ధూళి తుఫాను, ఆ తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందనీ, గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ వివరించింది.

**ఎయిర్‌పోర్ట్‌లో కూలిన రూఫ్ భాగం**

దేశ రాజధానిలో కురుస్తున్న భారీ వర్షాలకు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 1 వద్ద ఉన్న రూఫ్ కొంత భాగం కూలిపోయింది. దీంతో అక్కడున్న వ్యక్తులు భయంతో పరుగులుతీశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీచేసింది. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో రూఫ్ భాగం కూలిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# ఈసెట్‌లో 17,768 మంది ఉత్తీర్ణత

(మొదటి పేజి తరువాయి)

బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ మొలుగారం విడుదల చేశారు. ఈనెల 12న ఈసెట్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 19,672 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 18,928 (96.22 శాతం) మంది హాజరయ్యారు. వారిలో 17,768 (93.87 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 11,835 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 10,972 (92.71 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 7,093 మంది అమ్మాయిలు పరీక్షలు రాస్తే, 6,796 (95.81 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఈసెట్ ఫలితాల్లోనూ అమ్మాయిలే పైచేయి సాధించారు. అబ్బాయిల కన్నా అమ్మాయిలు 3.1 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. 11 కోర్సుల్లో ప్రవేశాలకు ఈసెట్ రాతపరీక్షను నిర్వహించారు. అత్యధికంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగానికి 5,336 మంది దరఖాస్తు చేయగా, 5,138 మంది పరీక్ష రాశారు. వారిలో 4,774 (92.92 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)కి 4,879 మంది దరఖాస్తు చేస్తే, 4,728 మంది పరీక్ష రాశారు. వారిలో 4,522 (95.64 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగానికి 4,201 మంది దరఖాస్తు చేస్తే, 4,053 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 3,719 (91.76 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. సివిల్ ఇంజినీరింగ్‌కు 2,578 మంది దరఖాస్తు చేయగా, 2,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 2,389 (96.45 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. మెకానికల్ ఇంజినీరింగ్‌కు 2,035 మంది దరఖాస్తు చేస్తే, 1,949 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 1,813 (93.02 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. అత్యల్పంగా బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుకు 30 మంది దరఖాస్తు చేయగా, పది మంది పరీక్ష రాశారు. వందశాతం ఉత్తీర్ణత పొందారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ కుమార్ మొలుగారం, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ రిజిస్ట్రార్ నరేష్‌రెడ్డి, ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్, ఎస్‌బీటెట్ ఇన్‌చార్జీ బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**లీజు క్వార్టర్లపై సమీక్షిస్తాం : కుమార్**

ఓయూలో రెండు క్వార్టర్లను గతంలో లీజుకిచ్చారనీ, తాను ఇవ్వలేదని వీసీ ఎం కుమార్ చెప్పారు. వాటిపై సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు. ఏటా ఓయూ స్నాతకోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. తాను వచ్చాక ఫీజులను పెంచలేదన్నారు. ఓయూ ఇంజినీరింగ్ కాలేజీల్లో ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశపెడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 15 నుంచి ఈసెట్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి అన్నారు.

# కేసీఆర్ తో కేటీఆర్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే జూన్ 1న కేటీఆర్ అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

# గాజాపై ఇజ్రాయెల్ దాడి..

(మొదటి పేజి తరువాయి)

వివరించింది. హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన తర్వాత మార్చి నుంచి ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల్లో 3,785 మంది పౌరులు మరణించారని వెల్లడించింది.కాగా, హమాస్‌ను పూర్తిగా నిరాయుధీకరణ చేయడమే కాక, వారి వద్ద బందీలుగా ఉన్న 53 మంది తమ దేశ పౌరులను విడిపించేంత వరకు దాడులు కొనసాగుతూనే ఉంటాయని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రతిజ్ఞ బూనింది. అంతేకాక, గత రెండున్నర నెలల నుంచి గాజాకు ఆహారం, మందులు, చమురు సరఫరాను నిలిపివేసింది. దీంతో అక్కడి పౌరులు ఆకలితో అల్లాడుతున్నారు. ఐరాస, ఇతర అంతర్జాతీయ సంస్థల ఒత్తిడి మేరకు మానవతా సాయాన్ని పాక్షికంగా ఇజ్రాయెల్ పునరుద్ధరించింది.

# 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన?

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాత జూన్ 5లోగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ (ఎస్ఈసీ) నుంచి ఈ మే రకు ప్రకటన రావచ్చని పేర్కొన్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్) కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికలు జరపాలని ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్నదని సీఎం తెలుపగా, ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు సమాచారం. బ్యాలెట్ పేపర్లు సైతం ముద్రించి సిద్ధంగా ఉంచామని చెప్పినట్టు తెలిసింది. సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో మాట్లాడినట్టు అధికారవర్గాలు సైతం వెల్లడించాయి. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపాయి.

**ఆలస్యమైతే మరింత నష్టం**

రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 15 నెలలు దాటింది. అయినా, ఎన్నికలు నిర్వహించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకా ఆలస్యమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలకు ఫీడ్‌బ్యాక్ అందింది. ఫలితాలు ఎలా వచ్చినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పెద్దల వద్ద మొరపెట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్తారని, తమపై కాస్త ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. వెంటనే ఎన్నికలకు వెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి కూడా తీసుకొస్తున్నట్టు తెలిసింది. సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని

# త్రివేణి సంగమంలో గవర్నర్ దంపతుల పుష్కర స్నానం

(మొదటి పేజి తరువాయి)

వద్దకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు చేరుకున్నారు. సరస్వతి ఘాట్‌లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పుణ్యస్నానమాచరించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. వారికి దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఆలయ పూజారులు పరిచట్టం, పూర్ణ కుంభం, మంగళవాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు వారికి ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డూ ప్రసాదం, చక్కెర పొంగలి అమ్మవారి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రతి రోజూ సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. 11 రోజుల నుంచి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయ ని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగాన్ని అధికారులను, సిబ్బందిని గవర్నర్ అభినందించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానం

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, 19 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు ఉప ముఖ్య మంత్రులు పాల్గొన్నారు. ఏపీ నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానాన్ని ఆమోదించింది. ఆపరేషన్ సిందూర్ విజయంలో సాయుధ బలగాలు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసా లను, ప్రధాని మోడీ నాయకత్వాన్ని అభినందిస్తూ ఈ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని శివసేన నేత, మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ శిండే ప్రవేశపెట్టారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశ ప్రజల్లో నైతిక, ఆత్మస్థైర్యం పెరిగిందని ఈ తీర్మానం పేర్కొన్నది. మోడీ నాయ కత్వాన్ని ప్రశంసిస్తూ, సాయుధ బలగాలను ప్రధా ని వెన్నంటి ప్రోత్సహిస్తూ వచ్చారనీ, ఉగ్రవాదులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహి స్తున్న వారికి ఆపరేషన్ సిందూర్ గట్టి సమాధానం ఇచ్చిందని వివరించింది. పలువురు రాష్ట్ర మంత్రులు తమతమ రాష్ట్రాల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలను ఈ సమావేశంలో వివరించారు. ఏప్రిల్ 22న పహ ల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి ఈ సమావేశం జరిగింది.

**నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ: పవన్**

భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. నిటి ఆయోగ్ ప్రకారం భారత జీడీపీ ప్రస్తుతం 4.18 ట్రిలియన్‌కు చేరుకుందని గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని ప్రధాని మోడీ దూరదృష్టి గల నాయకత్వం, అలాగే 2014 నుంచి ఎన్డీఏ ప్రభుత్వ ప్రగతిశీల పాలన నిదర్శనంగా చెప్పుకోవచ్చని తెలిపారు. గత దశాబ్దంలో, ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలన కింద, భారత్ అభివృద్ధి పయనాన్ని నాలుగు ముఖ్యమైన అంశాలు నడిపించాయని వివరించారు. భారత్ వృద్ధి కథ, ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, చేరిక, డిజిటల్ పరివర్తనతో నడిచిందని అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి, వికసిత్ భారత్ %-% 2047 వైపు నడిపించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.

# పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూడండి

(మొదటి పేజి తరువాయి)

సబ్‌కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధితోపాటు ఇప్పటివరకు కుదుర్చుకున్న ఎంవోయూల అమలు, కొత్త పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఇక నుంచి ప్రతీ శనివారం ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సమావేశాన్ని నిర్వహిద్దామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. జహీరాబాద్ నిమ్జ్ ప్రాంతంలో హ్యుందాయ్ గ్లోబల్ ఇన్నోవేషన్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ స్థాపనకు సబ్‌కమిటీ ఆమోదం తెలిపింది. రూ.8,528 కోట్ల పెట్టుబడితో 675 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ ఆర్‌అండ్‌డీ కేంద్రం ద్వారా కొత్తగా 4,276 మంది యువతకు ఉపాధి లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, డైరెక్టర్ మల్సూర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజి తరువాయి)

పంజాబ్, పశ్చిమబెంగాల్‌లోని ఐదు నియోజకవర్గాలకు జూన్ 19న పోలింగ్, జూన్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఉప ఎన్నికలు జరగనున్న ఐదు నియోజకవర్గాల్లో రెండు గుజరాత్‌లోనే ఉన్నాయి. కాడి (రిజర్వ్ సీటు), విశావదర్‌లతో పాటు కేరళలోని నిలంబూర్, పంజాబ్‌లో లూథియానా వెస్ట్, పశ్చిమబెంగాల్‌లోని కాలిగం జ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నట్లు ఈసీఐ ఆదివారం తన ఎక్స్ ఖాతా లో పోస్ట్ చేసింది. గెజిట్ నోటిఫికేషన్‌ను ఈ నెల26న విడుదల చేయనున్నట్టు తెలిపింది. నామినేషన్ల దాఖలు చేయడానికి చివరి తేదీ జూన్ 2, నామినేషన్ల పరిశీలన తేదీ జూన్ 3, నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ జూన్ 5.

2025 మే 26, సోమవారం
తెలుగు పంచాంగం (హైదరాబాద్‌కు అనుగుణంగా)




మాసం -పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
చతుర్దశి - మే 26, రాత్రి 10:34 వరకు
అమావాస్య - మే 26, రాత్రి 10:34 నుండి మే 27, రాత్రి 9:15 వరకు
నక్షత్రం
భరణి -మే 26, సాయంత్రం 4:51 వరకు
కృతిక -మే 26, సాయంత్రం 4:51 నుండి మే 27, సాయంత్రం 5:42 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:43
సూర్యాస్తమయం: సాయంత్రం 6:42
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: తుది అమావాస్య కారణంగా కనిపించదు
చంద్రాస్తమయం: సాయంత్రం 5:33
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 నుండి 4:58 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 నుండి 12:38 వరకు
అమృతకాలం: ఉదయం 9:18 నుండి 10:54 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:15 నుండి 1:52 వరకు
యమగండం: ఉదయం 7:20 నుండి 8:57 వరకు
గులిక కాలం: ఉదయం 10:33 నుండి 12:10 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 12:17 నుండి 1:09 వరకు
సాయంత్రం 3:32 నుండి 4:24 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 12:01 నుండి 1:36 వరకు

# పకడ్బందీగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

-ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు
-ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎర్ర అంజయ్య



**వనపర్తి,మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పలు ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? లేదా?అని ఆయన పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా హాలులోకి అనుమతించకూడదన్నారు.
వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం గణితం,జువాలజీ,హిస్టరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డి ఐ ఈ ఓ ఎర్ర అంజయ్య తెలిపారు.మొదటి సంవత్సరంలో 1617 మంది విద్యార్థులకు గాను 1508 మంది విద్యార్థులు హాజరయ్యారని 109 మంది గైర్హాజరయ్యారన్నారు.ద్వితీయ సంవత్సరంలో 940మంది విద్యార్థులకు గాను 907మంది విద్యార్థులు హాజరయ్యారని 33 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

# ఎట్టకేలకు విడుదలైన "పూలే" చిత్రం

-ప్రసాద్ ఫిలిం ల్యాబ్ లో సినిమాను వీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు





**హైదరాబాద్, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక సంస్కర్త మరియు రచయిత, మహాత్మా జ్యోతిరావు పూలే మరియు అతని భార్య మరియు సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధారంగా రూపొందించబడిన బాలీవుడ్ బయోపిక్ పూలే, అనేక వివాదాల తర్వాత ఎట్టకేలకు ఈరోజు విడుదలైంది.ఈ చిత్రంలో ప్రతీక్ గాంధీ మరియు పత్రలేఖ ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,ఆది శ్రీనివాస్,కాలేరు వెంకటేష్,ప్రకాష్ గౌడ్, బీసీ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా



**హైదరాబాద్, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడ్తాల్, అమనగల్ వరకు సిటీ సబర్బన్ బస్సులు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అదే విదంగా కడ్తాల్ - షాద్ నగర్ మార్గంలో షాద్ నగర్ డిపో సర్వీసులు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. కడ్తాల్ పట్టణంలో బస్ స్టేషన్ ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

# ఆప్యాయంగా వివేక విద్యా భారతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్, మే 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాత జ్ఞాపకాలు పుస్తక పుటల నుంచి బయలుదేరితే మనసు మరోసారి విద్యార్థి దశలోకి విహరిస్తుంది. అలాంటి అనుభూతిని వెచ్చదనం పంచుకుంటూ వివేక విద్యా భారతి హై స్కూల్ (1999–2000 బ్యాచ్) పూర్వ విద్యార్థులు ఆదివారం తమ పాఠశాల ఆవరణలో ఘనంగా గెట్ టుగెదర్ జరుపుకున్నారు. ఇరవై ఐదు సంవత్సరాల తరువాత మళ్లీ ఒకేచోట చేరిన మిత్రమండలి తోటివారిని చూసి పాత రోజులు గుర్తుచేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యార్థి దశలోని సాహచర్యాన్ని మళ్లీ సజీవం చేసుకున్నారు. చిన్ననాటి అల్లరిగా మిగిలిన క్షణాలు ఇప్పుడు హృదయాల్లో ఓ ఆభరణంలా మెరిపించాయి.




ఈ వేడుకకు అప్పటి గురువులు శర్మ, పరందములు సంధ్య మేడం, కన్నాజీ, భీముడు, శ్రీలత మేడం, శివలింగం ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల స్నేహబంధాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. వేదికపై కమటం రమేష్, ఎం.గలి ప్రసాద్, కండె రామ్ నరేష్, సంతోష్, శ్రీకాంత్, విజయ్, పి. రాఘవ, జగన్, రామ్మోహన్, అక్బర్, జీ. శీను, సంజీవరెడ్డి, కృష్ణ కొండల్ రెడ్డి, రాజు, అనిత, శివలీల, ప్రసన్న, సుభాష్, లీల, కే. శీను, మోహన్ రెడ్డి, గణేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. పాత ఫోటో ఆల్బమ్‌లు, ఆడాపాదుల ఆటలు, ఆనాటి గురుల తీపి తీర్మానాలు అన్నీ కలిపి ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ క్షణాల ఉత్సవంగా మార్చేశాయి. కార్యక్రమ ముగింపులో "ఇప్పటి తరం విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ఇటువంటి సమావేశాలను ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించాలన్న సంకల్పం" పూర్వ విద్యార్థుల నుంచి వ్యక్తమైంది.

# సోషియల్ మీడియా వేదికగా అసత్యప్రచారాలు ,వ్యక్తిగత దూషణలు కట్టడి చేయండి

-బి.ఆర్.ఎస్ నాయకులు అక్రమ అరెస్టులు,బూటకపు కేసులు ఎత్తివేయాలి
-చట్టాలపై పోలీస్ వ్యవస్థపై అపారమైన విశ్వాసం,నమ్మకం ఉంది
-జిల్లా ఎస్.పి ని కలసి విన్నవించిన జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**వనపర్తి,మే 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ని వారి కార్యాలయంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్లు నాయకులు ,కార్యకర్తలతో కలసి తమ కార్యకర్తలపై జరుగుతున్న అక్రమఅరెస్టులు,బెదిరింపులు,అక్రమ కేసుల గూర్చి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు పోలీస్ అధికారులు అత్యుత్సాహంతో మా కార్యకర్తలను వేధిస్తున్నారని వారి దృష్టికి తీసుకొచ్చారు. 10ఏండ్లు అధికారంలో ఉన్నా ఏనాడు ప్రతిపక్ష నాయకులపై కక్ష్యసాధింపు చర్యలు కు పాల్పడలేదని అధికారంలోకి వచ్చి 18నెలలు గడవకముందే అధికార పార్టీ నాయకులు అక్రమ అరెస్టులు,బూటకపు కేసులు పెట్టీ మా పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారు అని వ్యక్తిగతంగా నన్ను కూడా విమర్శిస్తూ కలుషిత వాతావరణం కల్పిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,విజయ్ కుమార్,గంధం.పరంజ్యోతి, K మాణిక్యం,రఘుపతి రెడ్డి,వేణుయాదవ్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, ప్రేమ్ నాథ్ రెడ్డి, మాధవ రెడ్డి,జోహెబ్ హుస్సేన్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, చిట్యాల.రాము, పి.సురేష్, మిద్దె గొల్ల. కొండన్న, ముద్దు సార్, అలీం, జీవి ప్రశాంత్, వెంకట్ సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి,మే 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
వనపర్తి పట్టణం 13వ వార్డుకు చెందిన శ్రీహరి గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.
జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం వారి నివాసానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స తీసుకోవాలని అందుకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-25 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్ర బృందం...



**వరంగల్ తూర్పు, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లోని సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999–2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి. అశోక్. ప్రీతి. సుగుణ. ఉప్పలయ్య. మధుసూదన్. లక్ష్మి.స్వరూప రాణి.శివ నాగ కుమార్. సుభాష్ గార్లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు, పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్. రవ్వల ప్రభాకర్. శ్రీపాద శ్యాంసుందర్. డి కవిత. పి కౌసల్య. కృష్ణవేణి. వి స్వప్న. ప్రవీణ్. శ్రీలత. కే విజయలక్ష్మి. రాజేష్. సురేష్. నాగరాజు. రత్నాకర్.రామకృష్ణ. డి స్వప్న. స్వప్న కుమారి. స్వాతి. అనిల్. సంతోష్. శివయ్య. పద్మ. వాసవి. స్వాతి.శ్రీనివాస్. నవత. టి రజిత. టి స్వప్న. శ్రీదేవి. రజిని నాగమణి. సుజాత. సుమలత. సమతా భావన. స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టుదాం

**-మాదకద్రవ్యాల మత్తులో నాశనమవుతున్న దేశ యువత**
**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**



**వనపర్తి,మే 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** ప్రజా ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపిందని అన్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల (గంజాయి ,కొకైన్) నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించడానికి, యువతను చైతన్యపరిచేందుకు బ్రహ్మకుమారి సంస్థ వాళ్లు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్లే యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు మద్యని ఆదాయ మార్గంగా చూస్తుండడంతో దాని వినియోగం అడ్డు అదుపు లేకుండా పెరిగిపోయిందని అన్నారు.మద్యానికి బానిసలైన ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల పాలై మరణించడంతో కుటుంబాలు రోడ్డున పడి నాశనం అవుతున్నాయని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విచ్చలవిడిగా వైన్ షాపులు ఓపెన్ చేయించి ప్రజలను మద్యానికి బానిసలుగా చేశారని మండిపడ్డారు. గతంలో ముఖ్య పట్టణాలలో మాదకద్రవ్యాలు లభించేవి కానీ కాలక్రమమైన గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి గ్రామీణ యువత చెడు మార్గంలో నడవడానికికారణమవుతున్నాయని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు ,యువకులు చదువు వదిలి సర్వస్వం కోల్పోయి,నిర్భాగ్యులవుతున్నారని ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులు మాదకద్రవ్యాలు సంపాదించుకోవడానికి నేరాలు, దొంగతనాలు ఎంతటి ఆకృత్యాలకు కూడా వెనుకడుగు వెయ్యరని ఈ విధంగా నేరస్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. మాదకద్రవ్యాలు మానవ శరీరాన్ని మిక్కిలి హాని కలిగించే మత్తుపదార్థాలు అన్నారు. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాల్సిన యువకులు తెలియని ఆనందం కోసం గంజాయికి బానిసలవ్వడంతో దేశ భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపారని అందుకు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా ఎక్కడికి అక్కడే అరికడుతున్నారని అన్నారు. మత్తు కోసం వ్యసనాల బారిన పడిన యువకులను ఆసరాగా చేసుకొని కొందరు వ్యక్తులు సరఫరా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. సమాజ బాగు కోసం పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. డ్రగ్స్ విక్రయాలు, దందాలు నిర్వహించే వారిపై, ప్రకటనలతో తప్పుదోవ పట్టించేవారిపై ఎవరైనా ఫిర్యాదు చేసే విధంగా ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969 ఏర్పాటు చేసింది అని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన రావడానికి పాఠ్యపుస్తకాలలో, పాఠశాలలో ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు బోధించాలని అన్నారు

ప్రజా ప్రభుత్వం తీసుకున్న మాదకద్రవ్యాల నివారణకు ప్రజలందరూ సహకరించి డ్రగ్స్ భూతాని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. బ్రహ్మ కుమారి సంస్థ వాళ్లు చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షులు నందిమల్ల యాదన్న, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ మియా, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్తర్ ,జానంపేట నాగరాజు, కోళ్ల వెంకటేష్ ,వెంకటన్న, జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎత్తం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# అభినయ లక్ష్యం దిశగా హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

**-ప్రతిభావంతురాలు అభినయకు చదువు కోసం రూ.55 వేల రూపాయల ఆర్థిక సహాయం**
**-రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, యువజన అవార్డు గ్రహీత : గజ్జెల అశోక్**



**కరీంనగర్, మే 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఇంటర్మీడియట్‌లో 984 మార్కులు సాధించి ప్రతిభ చాటిన రామడుగు మండలం,కొక్కెరకుంట గ్రామానికి చెందిన గుల్లపల్లి అభినయకు ఇంజినీరింగ్ విద్య కోసం రూ.55,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు, హెల్పింగ్ హ్యాండ్స్ (ఎన్నారై-అమెరికా) సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఈ సహాయాన్ని అందిస్తోందని,ఈ మేరకు తొలి విడతగా ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం కోసం రూ.10,000 అందజేయడం జరిగిందని, మిగిలిన మూడు సంవత్సరాలకు ప్రతి ఏడాది రూ.15,000 చొప్పున సహాయం అందజేస్తామని రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు,యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు తౌటు కిషన్ రెడ్డి,బత్తిని అజయ్, జేరిపోతుల మహేష్,గజ్జెల నవీన్ కుమార్,ఎండి చోటే తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 23వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**- సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**



**కరీంనగర్, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభ కరపత్రాన్ని ఈరోజు ఇందిరానగర్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్రోద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిన పార్టీ సిపిఐ అని దేశం కోసం దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపిందని పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘనమైన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం భక్తి కోసంవెట్టి చాకిరి,విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట రహితంగానికి సిపిఐ నాయకత్వం వహించిందని 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని 4,500 మంది అమరవీరుల ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. మహాసభలు ఈనెల 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని మధు గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రారంభమవుతాయని ఈ యొక్క ప్రారంభానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ లు హాజరవుతారని అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహాసభల్లో 300 మంది జిల్లాలో ఎంపిక కాబడ్డ ప్రతినిధులు పాల్గొంటారని ఈ సభలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తారని మహాసభల జయప్రదం కి కార్యకర్తలుకృషి చేయాలని బోయిని తిరుపతికోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో గంగిపల్లి శంకర్ ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శి అల్వాల మనోజ్ ఏ సతీష్ S నరసయ్య నరేష్ నవీన్ అల్వాల శేఖర్ లు పాల్గొనడం జరిగింది .

# రోహిణి కార్తె ప్రారంభం.. రోళ్లు పగిలే ఎండల్లేవు..



**హైదరాబాద్, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఈ సారి వేసవికాలం వర్షాకాలంలా మారింది.

క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు పరిస్థితులే మారిపోయాయి...

నిన్నటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయని నానుడి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది.. మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయేమోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పేదల సంక్షేమాన్ని గాలికి వదిలిన ఘనత గత ప్రభుత్వానిది...


**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్న షాద్ నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



**కొత్తూరు, మే 25(నీలగిరి ఎ** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెసు వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లో మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి పేదకి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. గత ప్రభుత్వం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు నాసిరకంగా ఉండటమే కాకుండా నిరుపయోగ కరంగా ఉన్నాయన్నారు. ప్రతిపక్షానికి చేతనైతే ప్రభుత్వం పేదలకు చేస్తున్న సంక్షేమ పథకాలకు సాయం చేయాలన్నారు.

# జీపీఓ పరీక్ష రాయబోతున్న పూర్వ రెవెన్యూ సహోద్యోగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు...

**-డి సి ఏ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి...**



**హైదరాబాద్, మే 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రెవెన్యూ వ్యవస్థలో క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలు అందించేందుకు నేడు జీపీఓ పరీక్ష రాయబోతున్న ప్రతి ఉద్యోగికి పేరు పేరున అభినందనలు. జూన్ 2 నుండి మీరు జిపిఓ లుగా బాధ్యతలు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది. మీరు నిజాయితీగా, అంకితభావంతో పని చేస్తారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటారని, తిరిగి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతారని ఆశిస్తున్నాం. భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో మీ పాత్ర ఎంతో కీలకమైనదని మరో సారి గుర్తు చేస్తున్నాను. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ధైర్యంగా పరీక్ష రాయాలని, మీకు అన్ని వేళలా నేను అండగా ఉంటానని మనస్ఫూర్తిగా తెలియచేస్తున్నాను. గర్వంగా, ఆత్మగౌరవంతో తిరిగి రెవెన్యూ వ్యవస్థలోకి వస్తున్న నా రెవెన్యూ కుటుంబ సభ్యులందరికీ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**బల్మూర్,మే 25 ( నీలగిరి ఎక్స్ప్రెస్ )** బల్మూరు మండలంలోని తుమ్మన్‌పేట గ్రామంలో, నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్ పనులను, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సోమవారం శంకుస్థాపన చేయనున్నారు, ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్, గ్రామంలో సబ్ స్టేషన్ కోసం శంకుస్థాపన, సభా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనతో పాటు విద్యుత్ శాఖ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# విద్యావ్యాప్తిని ఉద్యమంగా సాగిద్దాం.!





**-తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్**

**హైదరాబాద్,మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టిఆర్టిఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సులో టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్.తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి, విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కీలకంగా ఉన్న ఉపాధ్యాయులే రాష్ట్రంలో విద్యావ్యాప్తిని ఉద్యమంగా ముందుకు తీసుకపోవాలని అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని టీజీఈ జెఎసి చైర్మన్, టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉద్యమ అధ్యయన తరగతులను రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డిలతో కలిసి జగదీశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్ని రకాల సమస్యలకు, అభివృద్ధికి ప్రధాన ఆటంకం విద్యావంతుల కొరతేనని, గుణాత్మకమైన విద్యను సాధించినప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. సమాజంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం సమాజాన్ని విజ్ఞానవంతమైన సమాజంగా అభివృద్ధి పరచడంలో కీలక పాత్ర పోషించేది ఉపాధ్యాయులేనని ఆ బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సారథ్యంలో ఏర్పడిన జేఏసీ హక్కుల సాధనలో ముందుంటుందని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఉద్యోగులందరికీ సమస్యల పరిష్కారానికి ముందడుగు పడుతుందని తెలిపారు. ప్రభుత్వం రెండు డీఏలు మంజూరు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుకు ప్రభుత్వంతో చర్చిస్తున్నామని, ఉద్యోగుల నిర్దిష్టమైన భాగస్వామ్యంతో నగదు రహిత వైద్య చికిత్స పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమ అధ్యయన తరగతుల ప్రిన్సిపల్ ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ "నేటి పరిస్థితుల్లో ఉపాధ్యాయ ఉద్యమ లక్ష్యం- కర్తవ్యాలు- ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు" పై చర్చా పత్రాన్ని సమర్పించారు. సమాజంలో ప్రజల సమస్యలపై జరిగే ప్రజాఉద్యమాల్లో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వలసవాదులు రూపొందించిన విద్యావ్యవస్థనే కొనసాగించడంతో గుణాత్మకమైన విద్యాలక్ష్యం నేటికీ సాకారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్య, ఉపాధి వంటి మౌలిక సమస్య పరిష్కారంలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే యోచనలో భాగంగానే సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పాలకులు సృష్టిస్తున్న ఊబిలో మనం చిక్కుకోకుండా "అందరికీ విద్య- అందరికీ ఉపాధి" కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరారు. ఈ అధ్యయన తరగతులలో సంఘ చీఫ్ ప్యాట్రాన్ లక్కిరెడ్డి సంజీవ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్, విష్ణు మూర్తి, ఎస్.ప్రభాకర్ రావు, ఖాజా మంజూర్ అలీ, అశోక్ రావు, కాసు మహేందర్ రాజు, సలీం, తుంగూరి సురేష్ , శ్రీనివాస్ తో పాటు 33 జిల్లాల నుండి దాదాపు100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలుగా నిలుపుదాం.

**-4 కే ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు ఆషన్నగారి మధుకర్ రెడ్డి**



**షాద్ నగర్, మే 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రక్తం కొరత కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు అర్ధాంతరంగా నశిస్తున్న పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోంది. అర్ధం కొడతతో కీళక సమయాల్లో రక్తం అందక ఎందరో రోగులు బాధపడుతున్నారు. అలాంటి విషాద ఘటనలకు చెక్ పెట్టేందుకు, శాద్నగర్‌లోని 4K ఫిట్నెస్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి ముందుకొచ్చారు.రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని శాద్నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, ఫిట్నెస్ ప్రియులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ....రక్తదానం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడగలుగుతాం. ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం ఒక్కసారి రక్తం దానం చేయగలిగితే, రాష్ట్రంలో రక్త కొరత సమస్యకి స్థిర పరిష్కారం లభించవచ్చని పేర్కొన్నారు.ఈ శిబిరాన్ని చూసి పలువురు యువత ప్రేరణ పొందారని, 4 కే ఫిట్నెస్ వంటి ఫిట్‌నెస్ సెంటర్లు ఇటువంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని యువ నేత లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు.మంచి ఆరోగ్యం కంటే గొప్ప సేవ ప్రాణదానం లేదు.రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలే, అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన యూనిట్లు తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సలలో ఉన్న రోగులకు అందించనున్నారు ఇట్టి కార్యక్రమంలో రఘువీర్ రెడ్డి,ముక్తేశ్వర వంశీ గౌడ్,వేణు గోపాల్ ,కోట భరత్,హాజిపల్లి నవీన్ తదితరులు పాల్గొనారు...

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మాడుగుల, మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండలంలోని కోల్కలపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ విషాద సంఘటన కలకొండ గ్రామానికి చెందిన మేకల పాపయ్య (23)తో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాపయ్య తన సోదరి వివాహ విందులో పాల్గొని తిరిగి ఇంటికి బైక్‌పై స్నేహితులతో కలిసి ప్రయాణిస్తున్నాడు. కోల్కలపల్లి వద్ద వైన్ షాప్ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డుపై స్కిడ్ అయింది. ఈ సమయంలో ఎదురుగా వస్తున్న పాల వాహనం కింద పాపయ్య పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. బైక్‌పై అతడితో పాటు ప్రయాణిస్తున్న మహేష్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆయన చికిత్స పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ వేణుగోపాలరావు తెలిపారు.

# అర్కపల్లి రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి


**-- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్**



**మాడుగుల, మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అర్కపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జర్పుల లక్య నాయక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మాడుగుల మండల అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ మాడుగుల తహసీల్దార్‌కు విజ్ఞప్తి పత్రం అందజేశారు. జర్పుల తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన ప్రొసీడింగ్స్‌ను రేషన్ డీలర్ లక్య నాయక్ స్వయంగా పంపిణీ చేస్తూ, వాటిని సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పథకాల అమలును ఓ వ్యక్తిగత ప్రచార మాధ్యమంగా మలచడం అభ్యంతరకరమని పేర్కొంటూ, ఇటువంటి చర్యలపై వెంటనే చట్టపరంగా స్పందించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ లో కుటుంబ రాజకీయాల కలకలం





**నాగర్‌కర్నూల్, మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో తడిసి ముద్దవుతోంది. తెలంగాణ ఆవిర్భావానికి పురోహితుడిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నేతృత్వంలోని ఈ పార్టీ, ఇప్పుడు కుటుంబ అంతర్గత ఆధిపత్య పోరుతో తల్లడిల్లుతోంది. 2029 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్న బీఆర్ఎస్, పార్టీ కంటే కుటుంబ సమస్యలతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. పార్టీలో "నంబర్ వన – నంబర్ టు" అనే వాదనలు, వర్గ పోరాటాలకు దారి తీస్తున్నాయి. ఓవైపు కుమార్తె, మరోవైపు కుమారుడు, మూడవవైపు అల్లుడు రాజకీయాల్లో తమదైన పట్టు సాధించాలన్న పోరాటం కెసిఆర్ కుటుంబంలో పతాక స్థాయికి చేరిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పరిమితమవడాన్ని, మౌనంగా వ్యవహరించడాన్ని ఆయన ఆరోగ్యంతో పాటు కుటుంబ సంక్షోభానికి సంకేతంగా విశ్లేషకులు చెబుతున్నారు. కుటుంబంలోని సమస్యలను అదుపు చేసుకోలేని స్థితిలో ఉన్న నాయకుడు రాష్ట్ర ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తాడన్న ప్రశ్నలు కూడా రావటం సహజం. ఇటీవలి వరంగల్ సభ తర్వాత పార్టీలో అధికారం కోసం అంతర్గతంగా పోటీ బహిర్గతమైందని, పార్టీ శ్రేణుల్లోనే అసంతృప్తి పెరిగిందని చెబుతున్నారు. బయటకు కలహాలు లేవని చెబుతున్నా ఆ భిన్న స్వరాలు బహిరంగంగా వినిపించడంతో, పార్టీని పునఃవ్యవస్థీకరించాల్సిన అవసరం మరింత స్పష్టమవుతోంది. ఇప్పటికైనా కేసీఆర్ కుటుంబం వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, పార్టీ శ్రేయస్సు దిశగా ఆలోచించాలి. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో మమేకమవుతూ, ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా బీఆర్ఎస్‌ను నడిపించాల్సిన సమయం ఇది. లేకపోతే, ఈ వర్గ విభేదాలే పార్టీ భవిష్యత్తును పొడవైన ప్రశ్నార్థకంగా మలుస్తాయని విశ్లేషకుల హెచ్చరిక.

# నందిహిల్స్ అభివృద్ధికి 8 కోట్ల నిధులు

## – చల్లా నరసింహారెడ్డి



**సరూర్‌నగర్లా, మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సరూర్‌నగర్ మండలంలోని మీర్‌పేట్ పరిధిలోని నందిహిల్స్ కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రూ.8 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్టు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ప్రకటించారు. వారు శనివారం నందిహిల్స్ కాలనీని సందర్శించారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు రోడ్ నంబర్ 3 లోని సెంటినోస్ స్కూల్ చౌరస్తా నుండి రోడ్ నంబర్ 9 వరకూ పాదయాత్ర చేశారు. కాలనీలోని సమస్యలను స్వయంగా పరిశీలించారు. అనంతరం రోడ్ నంబర్ 5 లోని పార్కును పరిశీలించిన ఆయన, రోడ్ నంబర్ 7 లో న్యూనంది హిల్స్ కాలనీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత చల్లా సురేందర్ రెడ్డి నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నందిహిల్స్ కాలనీ అనేక సమస్యలతో జఠిలంగా ఉంది. ఇప్పటివరకు మౌలిక వసతులు తక్కువగా ఉండటంతో అభివృద్ధి మిగిలిపోయింది. అందుకే రూ.6 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్ల ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నాను. అదనంగా కాలనీలోని పార్కుల అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నాను," అని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం మరింత నిధుల అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెండో దశలో మిగిలిన పనుల కోసం నిధులు మంజూరు చేయిస్తానని, నందిహిల్స్‌ను మోడల్ కాలనిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా గ్రంథాలయం భవనం ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె పాండుగౌడ్, సిద్ధాల శ్రీశైలం, ముద్ద పవన్, ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.కృష్ణారెడ్డి, కోశాధికారి రాథోడ్ కిషన్ నాయక్, మట్ట సత్యనారాయణ, సూర్యనారాయణ, చల్లా శేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎల్.నర్సిరెడ్డి, విజయలక్ష్మి, రాంబాబు, మోనాచారి, నరేష్, యాదయ్య, అర్థం శ్రీనివాసులు, రంగారావు, నర్సింహ రెడ్డి (ఫేస్–2 సెక్రటరీ), రవీందర్ నాయక్, ఎం.సురేష్, గోపాల్, సంజీవరావు, పోలా రమేష్, భక్తవత్సల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షిపణులతో రష్యా భీకర దాడులు



**మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉక్రెయిన్–రష్యా దేశాల మధ్య ఒకవైపు యుద్ధ ఖైదీల మార్పిడి జరుగుతుంటే మరోవైపు యుద్ధం జరుగుతోంది. ఇరుదేశాల మధ్య పరస్పర దాడులకు మాత్రం అడ్డుకట్ట పడటంలేదు. ఆదివారం వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా.. అంతకు కొన్ని గంటల ముందే ఉక్రెయిన్‌పై భీకర దాడులకు తెగబడింది. ఏకంగా 298 డ్రోన్‌లు, 69 క్షిపణులతో దాడికి పాల్పడింది. రష్యా తాజా దాడుల్లో 12 మంది మృతిచెందారు. మూడేళ్ల యుద్ధంలో ఒకేసారి ఈ స్థాయిలో డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయడం ఇదే తొలిసారని ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి. కాగా యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా శుక్రవారం ఇరుదేశాలు 390 మంది చొప్పున యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకోగా.. శనివారం 307 మంది చొప్పున మార్పిడి చేసుకున్నాయి. తాజాగా ఆదివారం 303 మంది చొప్పున సైనికులను పరస్పరం అప్పగించుకున్నట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఈ ప్రకటన రాకముందు ఉక్రెయిన్‌లోని కీవ్‌తోపాటు ఇతర ప్రాంతాలపై మాస్కో భీకర దాడులు చేసింది. ఒకేరోజు 69 క్షిపణులు, 298 డ్రోన్లతో విరుచుకుపడింది. వీటిలో ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లు కూడా ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఈ దాడుల్లో 12 మంది చనిపోగా అనేకమంది గాయాలపాలయ్యారు. ఉక్రెయిన్‌లోని 30 నగరాలు, గ్రామాలపై ఉద్దేశపూర్వక దాడులు జరిగాయని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. తాజా దాడి నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాలను అభ్యర్థించారు. రష్యా నాయకత్వంపై బలమైన ఒత్తిడి తీసుకువస్తే తప్పితే ఈ దారుణాలకు అడ్డుకట్ట వేయలేమని పేర్కొన్నారు.

# స్కెంజెన్ వీసాల తిరస్కరణతో రూ.136 కోట్లు నష్టపోయిన భారత్



**న్యూఢిల్లీ మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత సంవత్సరం స్కెంజెన్ వీసాల తిరస్కరణ కారణంగా మన దేశం ఫీజుల రూపంలో రూ.136 కోట్లు నష్టపోయింది. 2024లో మొత్తం 1.65 లక్షల స్కెంజెన్ వీసాలను తిరస్కరించారు. యూరోపియన్ యూనియన్‌లోని 29 దేశాలలో స్వల్పకాలిక పర్యటనల కోసం అనుమతించేందుకు స్కెంజెన్ వీసాలు జారీ చేస్తారు. గత సంవత్సరం అల్జీరియా, టర్కీ జాతీయుల తర్వాత స్కెంజెన్ వీసాల తిరస్కరణ కారణంగా ఎక్కువగా నష్టపోయింది భారతీయులే. స్కెంజెన్ వీసా కోరుకునే వ్యక్తి దరఖాస్తు ఫీజుగా రూ.8,500 చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తును ఆమోదించినా లేక తిరస్కరించిన ఫీజును వాపసు చేయరు. గత సంవత్సరం భారతీయులు 11 లక్షలకు పైగా స్కెంజెన్ వీసాల కోసం దరఖాస్తు చేశారు. వీటిలో 5,91,610 దరఖాస్తులకు ఆమోదం లభించింది. కానీ 1.6 లక్షలకు పైగా తిరస్కరణకు గురయ్యాయి. అంటే తిరస్కరణల రేటు 15 శాతంగా ఉంది. భారతీయ పర్యాటకులకు ఫ్రాన్స్ నుండే ఎక్కువగా తిరస్కరణలు ఎదురయ్యాయి. దీని వల్ల రూ.25.8 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే అల్జీరియా అత్యధికంగా రూ.153 కోట్లు నష్టపోగా టర్కీ (రూ.140.6 కోట్లు), భారత్ (రూ.136.6 కోట్లు), మొరాకో (రూ.95.7 కోట్లు), చైనా (రూ.66.7 కోట్లు) దేశాలు ఆ తర్వాతి స్థానాలలో నిలిచాయి.

# ఐయూఎంఎల్ జాతీయ నాయకత్వంలో మహిళలు



**తిరువనంతపురం మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) తొలిసారిగా ఇద్దరు మహిళలను జాతీయ నాయకత్వం లో నియమించింది. వీరిలో ఒకరు హిందూ దళిత మహిళ. కేరళ రాజకీయాలలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదంటూ విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఐయూఎంఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాక ప్రగతిశీల పక్షంగా తమ ఇమేజ్‌ని పెంచుకోవడం కూడా దీని వెనుక ఉన్న ఉద్దేశం. కేరళకు చెందిన జయంతి రాజన్, తమిళనాడుకు చెందిన స్థానిక కౌన్సిలర్ ఫాతిమా ముజఫర్‌లకు పార్టీ జాతీయ కమిటీలో సహాయ కార్యదర్శులుగా స్థానం కల్పించారు. చెన్నైలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజన్ వాయనాడ్ జిల్లాకు చెందిన ఓబీసీ నాయకురాలు కాగా ఫాతిమా చెన్నై ఎగ్మోర్‌లోని ఓ వార్డుకు కౌన్సిలర్‌గా వ్యవహరిస్తున్నారు.

# అయోధ్యలోని హనుమాన్ గర్హిలో విరాట్ దంపతుల పూజలు..



**న్యూఢిల్లీ మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత స్టార్ క్రికెటర్ , టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ , ఆయన భార్య అనుష్క శర్మ అయోధ్య లోని ప్రముఖ హనుమాన్ గర్హి దేవాలయాన్ని ఆదివారం సందర్శించారు. అక్కడ హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూలమాలలతో కోహ్లీ, అనుష్క శర్మ దంపతులను సత్కరించారు.ఇద్దరికీ నుదుట తిలకం దిద్దారు. ఆ తర్వాత స్వామివారి చిత్రపటాలను అందజేశారు. కాగా ఇటీవలే విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆధ్యాత్మిక గురువైన ప్రేమానంద్ గోవింద్ శరణ్ జీ మహరాజ్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విరాట్ కోహ్లీ ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇస్తున్నాడు. అనుష్కశర్మతో కలిసి పలు క్షేత్రాలు సందర్శిస్తున్నాడు.

# మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి ఆరోపణలపై విచారణ జరపాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్ మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. "మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ వేదికలపై మహిళల పట్ల వివక్షాపూరిత ఆలోచనలు ఉన్న మెంటాలిటీని ఎదిరించడానికి చాలా ధైర్యం కావాలి. తెలంగాణలో మీరు ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేం చింతిస్తున్నాం. ఇక్కడ మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది. మహిళలను పూజిస్తాం, గౌరవిస్తాం, వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాం. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి గొప్ప నాయకులు మా తెలంగాణ మట్టిలో పుట్టినవారే" అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. మీరు ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేది కాదని అన్నారు. ఏ ఒక్క మహిళ గానీ, ఆడపిల్ల గానీ ఇలాంటి భయానక అనుభవాలను ఎదుర్కోకూడదనీ, ఒక అమ్మాయికి తండ్రిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. బాధితురాలిని విమర్శించడం, ఆమెను తప్పుగా చూపించడం మాని ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

# ఖానాపూర్ బహిరంగ సభలో పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**కల్వకుర్తి, మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని కల్వకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి శనివారం వెల్లడించారు. ఈ సభను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా మంజూరైన ఎనిమిది 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, గ్రామాల నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానిక పత్రికా ప్రతినిధులు కూడా ఈ సభకు హాజర కావాలని ఆయన కోరారు.

# ట్రంప్ పేరుతో భారీ స్కామ్..!




**న్యూఢిల్లీ మే 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని వాడుకొని ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో కర్ణాటక లో దాదాపు 150 మందిని నమ్మించి రూ.కోటికి పైగా దోచుకొన్నారు. సైబర్ మోసగాళ్ల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతున్నట్లు వీడియోలను సృష్టించారు.తాను ట్రంప్ పేరుతో యాప్‌ను రూపొందించానని, పెట్టుబడులు పెట్టాలని తద్వారా అధిక లాభాలు గడించవచ్చని అమెరికా అధ్యక్షుడు సూచిస్తున్నట్లు ఉన్న పలు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాంతో కర్ణాటకలోని తుమకూరు, బెంగళూరు, హవేరి ప్రాంతాలలోని దాదాపు 150 మంది ఆ వీడియోలను నమ్మి, అందులో ఉన్న ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి, యాప్‌లో పెట్టుబడులు పెట్టారు. వారికి నేరగాళ్లు యూఎస్ ప్రభుత్వానివే అని నమ్మించేలా ధ్రువీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. వారు పెట్టిన పెట్టుబడులకు లాభాలు వచ్చినట్లు కొద్ది నెలలపాటు చూపిస్తూ.. డబ్బు, ఇతర బహుమతులు అందించారు. కొద్ది రోజులకు యాప్ నిర్వాహకులు తమ కాల్స్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. సైబర్ మోసగాళ్ల వలలో పడి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 మంది కోటి రూపాయలకు పైగా విలువైన డబ్బు పోగొట్టుకున్నట్లు గుర్తించామని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇలాంటి నకిలీ యాప్‌లు, కంపెనీల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోసగాళ్ల వలలో పడొద్దని సూచించారు.